### సింగభూపాలెం చెరువుకట్ట పరిశీలన..

# పాల్వంచ మండలంలో పర్యటన

### కొనసాగుతున్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ప్రభాత సూర్యుడు కొత్తగూడెం: ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఉదయం తోలుత సుజాతనగర్ పరిధిలోని చెరువుకట్టను పరిశీలించారు. ఇటీవలి భారీ వర్షాలకు కట్ట కుంగిందని స్థానికులు తెలపగా.. ఎంపీ స్పందిస్తూ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. సత్వరమే మరమ్మతు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానిక రైతులు, గ్రామస్తులతో మాట్లాడుతూ..అండగా ఉంటానని అభయమిచ్చారు. ఆ తర్వాత దంతెలబోరు పరిధిలో కిన్నెరసాని వరద ప్రభావంతో దెబ్బతిన్న కుటుంబాలను పరామర్శించారు. జారే సాయికృష్ణ కుటుంబాన్ని ఓదార్చారు. ఇంకా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలో పర్యటన కొనసాగుతోంది. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాస రావు, కొప్పుల చంద్రశేఖర్, ఆళ్ళ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ,ఖమ్మం కూరగాయల రిటైల్ మార్కెట్ యూనియన్ ఆధ్వర్యంలో 2,000 మందిరికి మహా అన్నదాన కార్యక్రమం



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి ప్రభాత సూర్యుడు ఖమ్మం: ఖమ్మం నగరంలో గణేష్ ఉత్సవ కమిటీ,ఖమ్మం కూరగాయల రిటైల్ మార్కెట్ యూనియన్ ఆధ్వర్యంలో 2,000 మందిరికి మహా అన్నదాన కార్యక్రమం నందు మహా అన్నప్రసాన్న కార్యక్రమం శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఏ.ఎం.సీ రిటైల్ కూరగాయల మార్కెట్ కమిటీ బలుసు మురళీకృష్ణ తోట రామారావు ముఖ్య అతిథులుగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా బలుసు మురళీకృష్ణ తోటరామారావు గారు మాట్లాడుతూలి గణేశుని అన్నదాన కార్యక్రమం పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా అన్నారు. దేవుడికి సేవ చేయడం ఎంతో అదృష్టం అని ఎంతో తనకు తోచినంత సేవ దేవునికి చేస్తున్నా నందుకు చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు పజల్, ఉపాధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, సెక్రటరీ కే అంజయ్య,కొండలు,కర్ణాట సాయి, నల్ల నాగేశ్వరరావు నల్లగట్ల వెంకటేశ్వర్లు తోట నాగేశ్వరరావు కే నాగయ్య మిర్చి జానీ బి కొండలు సాయి, జానీ నాగయ్య సిహెచ్ నరేష్, ముంతా వెంకటేశ్వర్లు, సతీష్, జి.వి.ర్ తోట రాములు మురళీకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# నా ఖమ్మం కోసం నేను



**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్ధం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు మేజర్ గ్రామ పంచాయితీ లో విరాళాలు సేకర్ణ కార్యక్రమాన్ని ఎంపీడీఓ చంద్రశేఖర్, పంచాయతీ ఈ.ఓ నాగేశ్వరావు ప్రారంభించారు. వరద బాధితులకు సహాయార్ధం సమాజిక దృక్పధం తో ప్రతి ఒక్కరు విరాళాలు ఇవ్వడానికి ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం చేయడం బాధ్యత గా భావించి ప్రజలు చేతనైనంత విరాళాలు చెయ్యండి అనీ మండలం లో ఉన్న ప్రతి గ్రామం నుండి విరాళాలు స్వీకరించి గ్రామం కార్యదర్శి లకు అందిస్తే ఆ సహాయాన్ని అధికారుల ద్వారా వరద బాధితుల అందిస్తారు అని తెలిచేసారు. అలాగే ఎంపీడీఓ, పంచాయితీ ఈ.ఓ మేజర్ పంచాయతీ ప్రజల వద్ద వరద బాధితులకు విరాళం స్వీకరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్,ఆశా కార్యకర్తలు, మేజర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### 'పేట' అమ్ములపొదిలో

# మరో మణిహారం

### నర్సింగ్ కళాశాల మంజూరు, మెడికల్ కళాశాలకు అనుబందంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు

### మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలల పెండింగ్ పనులను పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరంలోనే తరగతులను ప్రారంభించాలి

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట(వరంగల్), సెప్టెంబర్ 12, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : 'పేట' అమ్ములపొదిలో మరో మణిహారం వచ్చి చేరింది. నియోజకవర్గానికి గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుల సహకారంతో మెడికల్ కళాశాల ఏర్పాటుకు పచ్చ జెండా ఊపారు. కాగా తాజాగా మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల కూడా మంజూరు అయింది. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ హయాంలో జిల్లా హాస్పిటల్ ను వేగంగా నిర్మించడంతోనే మెడికల్ నర్సింగ్ కళాశాల ఏర్పాటు సులువుగా జరిగిందని పేర్కొన్నారు. వైద్య రంగంలో నర్సంపేటను రాష్ట్ర, జాతీయస్థాయిలో నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 183 కోట్ల నిధులతో పూర్తిస్థాయి అనుమతితో మెడికల్ కళాశాలను మంజూరు చేయగా ఇప్పటికీ కొన్ని పనులు పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం మారి గత పది నెలలుగా పనుల్లో వేగం కుంటుపడిందని విమర్శించారు. అధికారులు నిర్లక్ష్యం వీడి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. నాడు వంద సీట్ల అనుమతితో మెడికల్ కళాశాలను మంజూరు చేయగా నేడు 50 సీట్లకు కుదించడం దురదృష్టకరమన్నారు. మెడికల్, నర్సింగ్ కళాశాల కోసం భవన నిర్మాణాల పనులు వేగవంతం చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మెడికల్ కళాశాల మౌళిక వసతులను, బోధన, బోధనేతర సిబ్బంది నియమాకం పారదర్శకంగా త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.




### ప్రభుత్వ సంక్షేమ పథకాలు

# గడప గడపకు చేరాలి

### ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలి

### అధికారులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




పరకాల (హన్మకొండ), సెప్టెంబర్ 12, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, మండల పరిషత్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన, జరగవలసిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి సమన్వయంతో కృషి చేయాలన్నారు. విద్య, వైద్యం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సాగు త్రాగునీరు, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి పథకాలకు ప్రతి కుటుంబానికి సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ గడపకు చేరేలా కృషి చేయాలని పేర్కొన్న ఆయన విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేదిలేదని హెచ్చరించారు. గ్రామాలలో శానిటేషన్, త్రాగునీరు, వీధి లైట్లు తదితర అంశాలపై నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. సీఎం రెవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించాలని, గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రేవూరి స్పష్టం చేశారు.




## గణనాథుని సేవలో మాజీ ఎమ్మెల్యే 'నన్నపనేని'



వరంగల్, సెప్టెంబర్ 12, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : గణనాథుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ శాంతులతో విలసిల్లాలని తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కాంక్షించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం 41 వ డివిజన్ పూర్ణోదయ కాలనీ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు మండపాన్ని సందర్శించిన ఆయన కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో నన్నపనేని నరేందర్ భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమం లో 41వ డివిజన్ మహిళా నాయకురాలు పుట్ట రాధిక, బజ్జూరి వాసు, బొల్లం సంజీవ్, ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## గుర్భిణీ స్త్రీ లకు పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** గర్భిణిగా గుర్తించిన దగ్గర్నుంచి మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉంటారని సూపర్వైజర్ సుజాత అన్నారు.మండల పరిధిలోని రఘునాధ గూడెం రైతువేదిక నందు అంగన్వాడీ టీచర్లు రేవతి,ప్రియాంక ల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోషణ్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ సుజాత మాట్లాడుతూ గర్భిణీలు తప్పకుండా పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతులుగా పుడతారని, సుఖప్రసవం అవుతారని అన్నారు. బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వటం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు.ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ఇంటి చుట్టుప్రక్కల నీరు నిలవకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.అనంతరం పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాన్ని నిర్వహించారు.సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సావిత్రి,ఏఎన్ఎం ఉమారాణి,ఆయా సీతారామమ్మ,ఆశా జానపాటి సావిత్రి,గర్భిణీ స్త్రీలు,బాలింత తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ వాఖ్యలు అవమానీయం

### బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

### రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



వరంగల్, సెప్టెంబర్ 12, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : భారతదేశ కీర్తి ప్రతిష్టలను, ప్రజాస్వామ్యం పట్ల, దేశ ప్రజలను అవమానించేలా అమెరికా పర్యటనలో రాహుల్ వ్యాఖ్యలు అత్యంత హేయమని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మండిపడ్డారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలకు భంగం వాటిల్లేల రాహుల్ వ్యాఖ్యలకు నిరసనగా గురువారం తూర్పు నియోజకవర్గం వరంగల్ చౌరస్తాలో బీజేపీ నాయకులు రాహుల్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గంటా రవికుమార్ మాట్లాడుతూ రాహుల్ వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంపై అక్కస్సుతో విషం చిమ్ముతున్నారని, రిజర్వేషన్ల రద్దుకు తెరలేపి భారత వ్యతిరేక శక్తులతో రాహుల్ సమావేశమవడం దుర్మార్గపు చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ఇపుడు రాహుల్ ఎస్సీ, ఎస్టీ, బీసీల సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకు తాను తన పార్టీ సిద్ధమని మరోసారి మైనార్టీ పక్షపాతాన్ని బహిరంగంగా ప్రకటించిన రాహుల్ గాంధీ దేశప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. విదేశీ పర్యటనలో రాహు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, ఆయన వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను గాయపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడంతోనే కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరి బయటపడిందన్నారు. రిజర్వేషన్లను రద్దు చేయడం గానీ, దేశభద్రతతో ఎవరైనా చెలగాటమాడితే బీజేపీ సహించదని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, హక్కుల కోసం రాహుల్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని గంట రవికుమార్ ఎద్దేవా చేశారు.

### శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో

# వినాయక శోభయాత్ర నిర్వహించాలి



**ప్రభాత సూర్యుడు - సిద్దిపేట అర్బన్:** వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ సర్కిల్ వారిగా ఎన్ని వినాయకులు ఉన్నాయి ఎప్పుడెప్పుడు నిమజ్జన కార్యక్రమము ఉన్నది, బందోబస్తు మరియు చెరువులు కుంటల వద్ద జరుగుతున్న ఏర్పాట్ల గురించి సంబంధిత ఏసీపీలను,ఇన్స్పెక్టర్లను సీఐలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మేడమ్ మాట్లాడుతూ శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి. వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి. ప్రతి చెరువు కుంటల వద్ద ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనం శోభయాత్ర రూట్ మ్యాప్ వెళ్లే రూటును ప్రతి అధికారి సందర్శించాలి. వినాయక నిమజ్జనం జరిగే చెరువులను కుంటలను తప్పకుండా సందర్శించాలని సూచించారు. నిమజ్జనం జరిగే మూడు రోజులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి. ప్రజలెవరూ సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలి. వినాయక శోభయాత్రలో డీజే లను అనుమతించవద్దు, వినాయక మండపాల ఆర్గనైజర్లు మరియు కార్యవర్గ సభ్యులతో నిమజ్జన కార్యక్రమం గురించి మరియు నిమజ్జన కార్యక్రమానికి పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి తెలియపరచాలని సూచించారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మజీద్ ల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏ ఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్,ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, కమలాకర్, ఇన్స్పెక్టర్లు / సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## శ్వేతార్కమూల గణపతి సన్నిధిలో ఎమ్మెల్యే 'నాయిని'



కాజీపేట/హన్మకొండ, సెప్టెంబర్ 12, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : గణపతి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సౌఖ్యాలతో వర్ధిల్లాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అకాంక్షించారు. గురువారం కాజీపేటలోని పలు గణపతి మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురిలో స్వయంభు శ్రీశ్వేతార్కమూల గణపతి దేవాలయంలో విశిష్ట పూజలో పాల్గొని మహిమాన్విత గణపతిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు స్థానిక కార్పోరేటర్ జక్కుల రవీందర్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీరజలి స్వయంభు శ్రీశ్వేతార్కమూలగణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి యూత్ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించి స్వయంగా భక్తులుకు వడ్డించారు. శ్రీశ్వేతార్కమూల గణపతి దేవాలయం ప్రధానార్చకులు ఐనవోలు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమార్, ఎండి అంకుష్, ఆరూరి సాంబయ్య, సిరిల్ లారెన్స్, పసునూరి మనోహర్, రాజ్ కుమార్, టబ్బు, ఇప్ప శ్రీకాంత్, విజయ్, రాజులు, వీరేష్, కాజీపేటపట్టణ సీనియర్ నాయకులు, 62, 63, 47వ డివిజన్ల అధ్యక్షులు ఆంజనేయులు, సంతోష్, హజ్గర్, నీలక్క, శివరాం, రమేష్, కాయిత రాజు, సుధీర్, రామ్ కి, భాస్కర్, రామ్, రాజేష్, కొండ శివ, సాయి, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు, కాలనీవాసులు, పాల్గొన్నారు.



## గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సండ్ర

### -సండ్ర ను సన్మానించిన ఆర్యవైశ్య నాయకులు.



**కల్లూరు-ప్రభాత సూర్యుడు:** మెయిన్ రోడ్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ సందర్భంగా సండ్ర ను లయన్స్ క్లబ్ జోనల్ సెక్రటరీ చాలువాది నగేష్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి రాంబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. సండ్ర మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు మండల ప్రజలకు ఉండాలని, అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు,పెడకంటి రామకృష్ణ, కాటేపల్లి రజనీకాంత్,మాజీ జడ్పీటీసీ మేకల కృష్ణ,కాటంనేని వెంకటేశ్వరావు, ఉబ్బన వెంకటరత్నం, రాచబండ్ల నాగేశ్వరరావు,కొరకొప్పు ప్రసాద్, నేపాల్, కిరణ్, పోట్రూ కిరణ్, కమ్లి,దార్ల నరసింహారావు,అజ్మీరా జమలయ్య, శంకర్ రావు చారుగుండ్ల సందీప్, బొల్లం వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య సంఘ నాయకులు ఊరా సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



**సిద్దిపేట్ అర్బన్ - ప్రభాత సూర్యుడు:** సిద్దిపేట్ పదవ వార్డు సుభాష్ నగర్ కాలనీలో మొట్టమొదటిసారిగా పిల్లలు అందరూ కలిసి వినాయకుడిని ఏర్పాటు చేయడం జరిగింది దీంట్లో కుల మతాలకతీతంగా అందరూ కాలనీవాసులు అందరూ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజించి ఈరోజు వినాయక నిమజ్జనానికి బయలుదేరుతున్నది కాలనీవాసులు అందరూ ఎంతో సంతోషంగా వినాయకుని భక్తిశ్రద్ధలతో గంగమ్మ ఒడిలోకి పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనిల్ మహేష్ రామకృష్ణ బాల్రాజ్ స్వామి మరియు ఆనంద్ కుటుంబ సభ్యులందరు పాల్గొన్నారు

